www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609

సోమవారం

# వెలుతురు

రంగారెడ్డి। 25, మార్చి 2024

తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 305, పేజీలు: 12, వెల: రూ.5/-



పాఠకులకు, ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు,
కుటుంబ సభ్యులందరికీ
హెూళీ పండుగ శుభాకాంక్షలు

– ఎడిటర్

## ప్రధాన పార్టీల అస్త్రశస్త్రాలు సిద్ధం

**హైదరాబాద్, (వెలుతురు):**
రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతుండడం తో రాజకీయ వేడి రోజు రోజుకు పెరుగుతోంది. ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో ఆయా పార్టీల నాయకత్వం పూర్తిగా పార్లమెంటు ఎన్నికలపైనే దృష్టి సారించింది. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో రెండంకెల స్థానాలు దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. అసెంబ్లీ పోరులో అ ధిక సీట్లు సాధించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లోనూ విజయఢంకా మోగించాలని కృత నిశ్చయంతో ఉంది. కేంద్రంలో తి రిగి అధికారంలోకి వస్తామనే ధీమాతో ఉన్న బి జెపి డబుల్ డిజిట్ సీట్లు సాధించేందుకు కసరత్తు లు చేస్తుండగా, ఈ ఎన్నికల్లో గతంలో సాధించిన సీట్ల కంటే ఎక్కువ సాధించి తమ సత్తా చాటుకునేందుకు బిఆర్ఎస్ ప్రణాళికలు రచిస్తోంది.

కాంగ్రెస్, బిజెపి పార్టీలు వలసలపై దృష్టి సారి స్తూ బలమైన నాయకులను తమ పార్టీలోకి ఆ హ్వానించి సీట్లు ఇస్తుండగా, బిఆర్ఎస్ పార్టీ బ హుజన వాదంతో తెలంగాణ ఉద్యమ శక్తులను ఏకం చేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో రెండం కెల సీ ట్లు గెలిచేలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోం ది. లోక్‌సభ ఎన్నికల్లో రెండంకెల సీట్లు దక్కించుకోవడమే లక్ష్యంగా ప్రత్యర్థి పార్టీల ఆలోచనలకు అనుగుణంగా ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు వలసలపై దృష్టి సారిస్తూ క్షేత్రస్థాయిలో బలాన్ని పెం చుకోవడంపై దృష్టి సారిస్తున్నాయి.

### పార్టీలతో కొత్త, పాత నేతల కలయిక


ప్రధాన పార్టీలు ఇప్పటికే మెజార్టీ స్థానాలకు అ భ్యర్థులను ప్రకటించగా, త్వరలోనే మిగిలిన స్థా నాలకు అభ్యర్థులను ప్రకటించనున్నాయి. సీనియర్లు, కొత్త అభ్యర్థులు అనే తేడా లేకుండా పార్టీ టికెట్ ఇస్తే కచ్చితంగా గెలుస్తారనుకునే అభ్యర్థు ల కోసం ఆయా పార్టీలు టికెట్లు ఇచ్చాయి. ఇత ర పార్టీలలో ఉన్న బలమైన నాయకులను గుర్తిం చి వారికి తమ పార్టీలోకి ఆహ్వానించి వెంటనే టి కెట్లు కేటాయిస్తున్నారు. ఒకవైపు ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రకటన మరొకవైపు నాయకులు భేటీలు, చేరికలతో రాజ కీయ పరిణామాలు రాష్ట్రంలో శరవేగంగా మారుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రత్యర్థి పార్టీల్లోని కీలక నేతలను తమ పార్టీలో చేర్చుకునేందుకు కాంగ్రెస్, బిజెపి పోటాపోటీగా ముందుకు సాగుతున్నాయి. లోక్ సభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆచితూచి అడుగులేస్తోంది. మొత్తం 17 స్థానాలకు కనీసం 14 స్థానాలైన చేజిక్కించు కోవాలని చూస్తోంది.

లమైన నాయకత్వం లేని చోట పార్టీని బలోపేతం చేసే దిశలో ఎఐసిసి అనుమతితో పక్కా కార్యాచరణ అమలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే తొమ్మిది స్థానాలకు అభ్య ర్థులను ప్రకటించగా, ఈ నెలాఖరులోగా మిగతా స్థానాలకు అభ్యర్థులను ప్రకటించనుంది. నియోజక వర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ, పార్టీ గెలుపునకు కృషి చేయాలని క్షేత్రస్థాయి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెంచే దిశలో కార్యాచరణకు శ్రీకారం చుట్టింది.రాష్ట్ర ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డినే స్వయంగా నియోజక వర్గాల వారీగా సమీక్షలు నిర్వహించేందుకు సమాయత్తం అవుతున్నారు. ఇప్పటికే మల్కాజిగిరి నియోజక వర్గ నాయ కులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. లోకసభ ఎన్నికల నియమావళి అమలులోకి రావడంతో పాలనాపరమైన అంశాలను తాత్కాలికంగా పక్కన పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, పార్టీ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇతర అసంతృప్తి నాయకులతో మంతనాలు జరుపుతూ వారిని హస్తం పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. గతంలో తాను మల్కాజిగిరి నుంచి పోటీ చేసినప్పుడు అనుసరించిన వ్యూహాన్ని ఇప్పుడు రాష్ట్ర మంతటా అమలు చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

బూత్ కమిటీల్లో ఉన్న సభ్యులకు భవిష్యత్తులో తగిన గుర్తింపునిస్తామని సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన పార్టీ ముఖ్యనేతలతో తన అభిప్రాయాలను పంచుకున్నారు. పనితీరు ఆధారంగా త్వరలో నియమించే ఇందిరమ్మ కమి టీల్లో వారికే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, అర్హులైన లబ్ధిదారుల ఎంపికను పర్యవేక్షించే బాధ్యతలను నిర్వహించేందుకు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తామని ఇప్పటికే సిఎం ప్రకటించారు.

### డబుల్ డిజిట్ సాధించేలా బిజెపి వ్యూహాలు

తెలంగాణలో బిజెపికి సానుకూల వాతావరణం ఉందని, ఈ ఎన్నికల్లో తమ పార్టీ డబుల్ డిజిట్ సాధిస్తుందని బిజెపి రాష్ట్ర నాయకత్వం ధీమాగా ఉంది. కేంద్రంలో తిరిగి అధికారంలోకి వస్తామనే ధీమాతో ఉన్న బిజెపి ఈ ఎన్నికల్లో రెండంకెల సీట్లు సాధించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఆదివారం నాటితో బిజెపి అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. టికెట్లు పొందిన అభ్యర్థులు ఇప్పటికే నియోజకవర్గాలలో ప్రచారం ముమ్మరం చేశారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ పదాధికారుల సమావేశంలో ఎన్నికల ప్రచార వ్యూహాలపై అభ్యర్థులకు కిషన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. బిజెపి పార్టీకి అండగా ఉండటానికి తెలంగాణ మహిళలు స్వచ్ఛందంగా పార్టీ కార్యక్రమాలకు వస్తున్నారని, మోదీ తిరిగి ప్రధాని కావాలని అంటున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు దేశానికి దేశ భవిష్యత్‌కు సంబంధించినవి అని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలవాలని, ఏ పోలింగ్ బూత్‌కు ఆ పోలింగ్ బూత్ వారీగా కార్యాచరణ రూపొందించుకోవాలని నేతలకు కిషన్‌రెడ్డి సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో గెలవాలని, ప్రతి పోలింగ్ బూత్‌కు ఒక ముఖ్య నేతను సమన్వయ కర్తగా నియమించాలని ఆదేశించారు. తాను కూడా ఒక పోలింగ్ కేంద్రానికి కో ఆర్డినేటర్‌గా ఉంటానని తెలిపారు.




### అత్యధిక స్థానాలలో గెలుపుపై బిఆర్ఎస్ ధీమా

లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధం చేసుకుంటోంది. ఇప్పటివరకు 16 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన పార్టీ, త్వరలో ఎన్నికల ప్రచారం ముమ్మరం చేయనున్నది. పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థుల ప్రకటనలో బిఆర్ఎస్ పార్టీ సామాజిక న్యాయాన్ని పాటిస్తూ అన్ని వర్గాలకు సీట్లు కేటాయించింది. పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ఎస్సి, ఎస్‌టి రిజర్వుడ్ స్థానాలలో సైతం ఆయా వర్గాలలోని వివిధ కులాల అభ్యర్థులకు సీట్లు కేటాయించింది. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల ప్రకటన తర్వాత ఎన్నికల ప్రణాళికలపై అధినేత కెసిఆర్ దృష్టి సారించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన గులాబీ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో ఈ ఫలితాలు పునరావృతం కాకుండా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇందుకోసం పార్టీ అన్ని వర్గాలకు దగ్గర చేసేలా ప్రణాళికలు రచిస్తోంది. పార్లమెంట్ ఎన్నికలకు గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తోంది.

కొంతమంది నాయకులు పార్టీ మారినా తమ పార్టీకి ఎలాంటి ఇబ్బంది లేదని, బిఆర్ఎస్ హయాంలో సంక్షేమ పథకాలు పొందిన లబ్దిదారులు, గ్రామస్థాయి నుంచి ఉన్న పార్టీ కార్యకర్తలే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తారని బిఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలవారీగా పార్టీ పరిస్థితులను సమీక్షించి అన్ని జిల్లాల్లో పూర్తి స్థాయి పట్టు సాధించేందుకు వ్యూహాలను సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్సాహంతో పనిచేసినప్పటికీ పార్టీ అధికారం కోల్పోయిన నేపథ్యంలో కేడర్ ఏమాత్రం నిరుత్సాహ పడకుండా పార్లమెంట్ ఎన్నికల్లో ఉత్సాహం పనిచేసేలా పార్టీ నాయకులు, కార్యకర్తలను బిఆర్ఎస్ అధినాయకత్వం సమాయత్తం చేస్తోంది.



## ఈటెల రాజేందర్‌ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి

**పార్టీ శ్రేణులకు మాధవరం కాంతారావు పిలుపు..**

**కూకట్‌పల్లి, వెలుతురు:**
కేంద్రంలో మరోసారి మోది ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టింది, ఈ నేపథ్యంలో ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున బిజెపిలోకి వలసలు ఊపందుకున్నాయి, ఈ సందర్భంగా కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో అసెంబ్లీ కార్యాలయంలో ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గం ఫేతేనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి భగవంత్ రెడ్డి పెద్ద ఎత్తున వారి అనుచరులతో మల్కాజిగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ చేతుల మీదుగా భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన బిజెపి పోలింగ్ బూత్ సమావేశంలో కాంతారావు మాట్లాడుతూ భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయని అన్నారు. ఈసారి ఈటెల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పోలింగ్ బూత్ స్థాయి నుండి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని, ఇంటింటికీ గడప గడపకు అందుతున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి దేశానికి మరోసారి మోది నాయకత్వం దిశగా వివరించాలని బూత్ అధ్యక్షులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకులు ప్రదీప్ రావు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యప్రకాష్, వడ్డేపల్లి రాజేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బాలాజీ నగర్ 115 డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్, బిజెపి నాయకులు సురేందర్, సోమశేఖర్, వినోద్, రాము, అనీల్, సంతోష్, వచన్, అర్జున్, సూరిబాబు, సత్యనారాయణ, జగదీష్, చందు, ప్రవీణ్, శ్రీమతి జ్యోతి, లహరి తదితరులు పాల్గొన్నారు.

## 107 మందితో బిజెపి ఐదో జాబితా విడుదల

**హైదరాబాద్, (వెలుతురు):**
తెలంగాణలో 17 సీట్లకు అభ్యర్థుల ఎంపిక పూర్తి చేసిన హైకమాండ్ మన తెలంగాణ/హైదరాబాద్ : భారతీయ జనతా పార్టీ ఐదో జాబితా విడుదల చేసింది. 107 మంది కూడిన జాబితా విడుదల చేయగా అందులో తెలంగాణకు సంబంధించిన రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. వరంగల్‌కు అరూరి రమేష్, ఖమ్మం స్థానానికి తాండ్ర వినోద్‌రావును ప్రకటించింది. దీంతో తెలంగాణలో 17 సీట్లకు ఎంపి అభ్యర్థుల ఎంపిక పూర్తియింది. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన అరకు స్థానానికి కొత్తపల్లి గీత, అనకాపల్లి సిఎం రమేష్, రాజమండ్రి డి. పురంద్రేశ్వరి, నర్సాపూర్ భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, తిరుపతి స్థానానికి వరప్రసాద్, రాజంపేట ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిని ప్రకటించింది.



కాగా ఇటు అభ్యర్థుల వివరాలను విషయానికి వస్తే.. ఖమ్మం తాండ్ర వినోద్‌రావు ప్రజా సేవకు , ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలకు అంకితమైన కుటుంబం నుంచి వచ్చారు. వీరి స్వగ్రామం కొత్తగూడెం భద్రాద్రి జిల్లా ముల్కలపల్లి మండలం తిమ్మంపేట గ్రామం. వినోద్‌రావు గత దశాబ్దానికి పైగా సోషల్ వర్కర్‌గా పలు స్వచ్ఛంద సంస్థలలో ఉన్నత బాధ్యతలు సమర్ధంగా నిర్వహించి పేదలకు సేవ చేశారు.

## ప్రధాన సూత్రధారి ప్రభాకర్‌రావే..

**హైదరాబాద్, (వెలుతురు):**
తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ డిఎస్‌పి ప్రణీత్‌రావు వెల్లడించిన వివరాల ఆధారంగా శనివారం అరెస్టయిన భూపాలపల్లి అడిషనల్ ఎస్‌పి భుజంగరావు, హైదరాబాద్ సె క్యూరిటీ విభాగం అడిషనల్ డిసిపి తిరుపతన్న లను ఆదివారం ఉదయం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ వీరిద్దరికి 14 రోజుల రిమాండ్ విధించారు. ఏప్రిల్ 6 వరకు వీరికి రిమాండ్ విధించగా, అనంతరం పోలీసులను వీరిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. కొంపల్లి మెజిస్ట్రేట్ నివాసం వద్ద నిందితుల తరపు అడ్వకేట్ రాజేందర్ మాట్లాడుతూ భుజంగరావు, తిరుపతన్నలకు ఏప్రిల్ 6 వరకు రెండు వారాల పాటు రిమాండ్ విధించినట్లు వెల్లడించారు. రిమాండ్ వ్యతిరేకించడంతో పాటు బెయిల్ ఇవ్వాలని మేజిస్ట్రేట్‌ను కోరినా ప్రయోజనం లేకపోయిందన్నారు. తమ దగ్గర ఎవిడెన్స్ ఉంది అని ప్రభుత్వ తరఫు న్యాయవాది తన వాదన వినిపించారు. దాంతో తాము తిరిగి మంగళవారం బెయిల్ ప్రొసీడింగ్స్ మొదలుపెడతామని అడ్వకేట్ రాజేందర్ తెలిపారు.

రిమాండ్‌లో భాగంగా నిందితులు ముగ్గుర్ని కొంపల్లి మేజిస్ట్రేట్ నివాసం నుంచి పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలిం చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న భుజంగరావు, తిరుపతన్నలపై ఐపిసి సెక్షన్ 120ఎ, 409, 427, 201, 34 ఆఫ్ సెక్షన్ 3 పబ్లిక్ ప్రాపర్టీ డ్యామేజీ కింద కేసులు నమోదు చేశారు. తెలంగాణ




అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు భుజంగరావు పొలిటికల్ ఇంటె లిజెన్స్ విభాగంలో, ఎస్ఐబిలో తిరుపతన్న అడిషనల్ ఎస్‌పిలుగా విధులు నిర్వర్తించారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభా కర్‌రావు, హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావు, ఐ న్యూస్ మీడియా నిర్వాహకుడు శ్రవణ్‌రావు అరువెల పాత్ర ఉన్నట్లు గుర్తించారు. ఈ ముగ్గురూ ఇప్పటికే దేశం దాటినట్లు వెల్లడి కావడంతో లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక డిపార్ట్ మెంట్ దర్యాప్తు చేపట్టి వారం రోజుల కిందట మొదట ప్రణీత్ రావును అదుపులోకి తీసుకున్నారు.

ప్రణీత్‌రావును విచారిస్తున్న క్రమంలో ఈ తతంగం మొత్తం అప్పటి ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్‌రావు కనుసన్నల్లోనే సాగినట్లు విచారణలో తేలింది. ఈ మేరకు ప్రణీత్‌రావు వాంగ్మూలంలో వెల్లడించాడు. అసెంబ్లీ ఎన్నికలతో పాటు మునుగోడు, హుజూరాబాద్ లాంటి కొన్ని ఉపఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల్ని లక్ష్యంగా చేసుకొని ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు విచారణలో మాజీ డిఎస్‌పి ప్రణీత్ రావు వెల్లడించారు. శుక్రవారం (మార్చి 22న) రాత్రి భుజంగరావు, తిరుపతన్న నివాసాలతో పాటు హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావు, ఐన్యూస్ మీడియా నిర్వాహకుడు శ్రవణ్‌రావు అరువెల నివాసంలో సోదాలు నిర్వహించారు. విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. శ్రవణ్ రావు ఇంట్లో కొన్ని కీలక పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.



## బీ వీ హెచ్ పి ఎస్, ధారుర్ మండల నూతన కమిటీ ఎన్నిక

**నూతన అధ్యక్షునిగా హరిజన్ బాల్ రాజ్ ఎన్నిక**

**నావాబుపేట్ (వెలుతురు న్యూస్)మార్చి 24:**
భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో ధారుర్ మండలంలోని వివిధ గ్రామాల దివ్యాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా హరిజన్ బాల్ రాజు,తండ్రి హనుమయ్య,గ్రామం అంపల్లి మండలం ధారుర్ మండలం వికారాబాద్ జిల్లాకు చెందిన బాల్ రాజ్ ను,భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తరుపున ధారూర్ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన సందర్భంగా దారుర్ మండల అధ్యక్షులు బాల్ రాజ్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ప్రతి నెల ఇచ్చే ఆసరా పింఛన్లు ఒకటో తారీకు నుండి 5తారీకు వరకు ఇవ్వాలని వాళ్ళు డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగుల దివ్యాంగులకు ఉపాధి చూపించాలని, అదేవిధంగా బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికీ అదేవిధంగా వికారాబాద్ జిల్లా దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జానీ మహేష్ పాండు ఆశయ్య గోరయ్య భాస్కర్ రామచంద్ర మక్బుద్ పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ వెలుతురు మార్చి 24:
ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ కట్టా సుధాకర్‌కు శాలువ కప్పి అభినందించిన సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ వి యన్ భట్టి గారు . చిత్రంలో హై కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ శేష సాయి గారు, అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు కె జానకి రామి రెడ్డి గారు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ యార్రం రెడ్డి నాగి రెడ్డి గారు, బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు గారు




## కాంగ్రెస్ గూటికి బీఆర్ఎస్ కౌన్సిలర్లు

కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్,వెలుతురు:
కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధినీ చూసి పార్టీ లో చేరుతున్నారని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరు గ్రామంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ల ఆధ్వర్యంలో హయత్నగర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు నోముల కృష్ణా గౌడ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ లు మర్రి మాధవి మహేందర్ రెడ్డి, పుల్లగూరం కీర్తన విజయనంద్ రెడ్డి లు కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుంట గోపాల్ రెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి,గుండా ధనరాజ్, నారని శేఖర్ గౌడ్, గుడ్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.లక్ష 75 వేలు అందజేసిన కురుమ యువ చైతన్య సమితి

ఇబ్రహీంపట్నం, వెలుతురు:
గత నెల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ధర్మనగూడ గ్రామం, యాచారం మండలం నీల భాషా కురుమకి కురుమ యువ చైతన్య సమితి అధ్వర్యంలో వారి నివాసంలో ఆర్థిక సహాయాన్ని రూ. లక్ష 75 వేల అందించడం జరిగింది. కురుమ యువ చైతన్య సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కురుమలకు ఏ ఆపద వచ్చిన తాము ముందుం టామని తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ జీవిత బీమా చేసుకోవాలని ప్రమాదం జరిగిన తర్వాత



ఆలోచించే దాని కంటే ముందే ఆరోగ్య భీమా అలాగే జీవిత బీమా ప్రతి ఒక్కరూ చేపించు కోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి రంగారెడ్డి జిల్లా సలహాదారులు మామిడిపల్లి జంగయ్య కురుమ, జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కృష్ణ కురుమ, జిల్లా కార్యవర్గం సభ్యులు సిద్ధాల శ్రీను కురుమ, బండ మల్లేష్ కురుమ, బండ చెన్నయ్య కురుమ, అవ మహేష్ కురుమ, అవ హరికృష్ణ కురుమ, బండ ఉదయ్ కురుమ, జమ్మ విష్ణు కురుమ, అవ అరుణ్ కురుమ, కోశిక మల్లేష్ కురుమ, కోశిక మహేష్ కురుమ, బక్క అంజయ్య కురుమ, బుడ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి న్యూ జెరూసలేం మినిస్ట్రీస్‌లో ఘనంగా మట్ల ఆదివారం.. జరుపుకుంటున్న క్రైస్తవులు

మేడిపల్లి, వెలుతురు:
మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ విహారిక కాలనీ లో న్యూ జెరూసలేం మినిస్ట్రీస్ సంఘం ఆధ్వర్యంలో క్రైస్తవులు మట్ల ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా న్యూ జెరూసలేం మినిస్ట్రీస్ సంఘ కాపరి శశి కిరణ్ దేవుని సువార్తను తెలియజేసారు, ఏసు ప్రభు భూమిపై ఉన్నప్పుడు ప్రజలు విధులలో తమ బట్టలు పరిచి ఆయన్ను గాడిదపై కూర్చోపెట్టి, ఖర్జురపు మట్టాలతో స్తుతిస్తూ ఉత్సాహగానం చేసారని




అందుకే మట్ల ఆదివారం అని క్రైస్తవులు ఈ రోజు పండుగ ఘనంగా జరుపుకుంటారని కాపరి శశి కిరణ్ తెలిపారు.

ఈ సందర్భంగా చిన్నారులు సంఘ సభ్యులు పుర వీదులలో తిరుగుతూ దేవుణ్ణి స్తుతిస్తూ ఆరాధించారు, ఈ కార్యక్రమం లో సంఘపెద్దలు కొటికల పూడి కృష్ణ, పలివేల వెంకట్, చాబతుల విజయ్ బాబు, చాబతుల ఉదయ్ బాబు, కనపర్తి శ్రీను, మేడికొండ కమలాకర్, సండే స్కూల్ టీచర్స్, చిన్నారులు, సంఘ సభ్యులు, యవ్వనస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేతన్న కుటుంబ ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

బొల్లా శివశంకర్, అవ్వారి భాస్కర్

హైదరాబాద్ వెలుతురు మార్చి 24:
వైయస్సార్ జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన చేనేత కార్మికుని కుటుంబ సభ్యుల చావుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బోల్ల శివశంకర్, అఖిలభారత పద్మశాలి సంఘ యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్ లు ఆదివారం ప్రకటనలో డిమాండ్ చేశారు ఇలాంటి వ్యక్తులు పార్టీలో ఉంటే పార్టీకి చెడ్డ పేరు అని అట్లాంటి వారిని తక్షణం బహిష్కరించాలని కోరారు రికార్డ్ తేనె డొక్కాడని చేనేత కార్మికుని భూమి ఏ విధంగా లాక్కోవాలనిపిచ్చిందో , వారి మరణాన్ని కారకులైన ప్రభుత్వ అధికారులను కూడా ఎంతటి వారైనా ప్రభుత్వం





వెంటనే స్పందించి న్యాయపరంగా శిక్షించాలని కోరారు ఆ కుటుంబానికి చెందిన సభ్యులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదు కొని వారి భూమిని వారికి ఇప్పించాలని కోరారు ప్రభుత్వం పరంగా ఎలాంటి చర్యలు లేనిచో పద్మశాలి సమాజం నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు



## భారతీయ జనతా పార్టీ లచ్చమ్మ గూడెం గ్రామ నూతన బూత్ కమిటీ ఎన్నిక

వెలుతురు న్యూస్ నారాయణపూర్:
సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని లచ్చమ్మ గూడెం గ్రామ భారతీయ జనతా పార్టీ బూత్ (119) కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ , బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ పాల్గొని మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నరేంద్ర మోడీ ని మూడోసారి ప్రధానమంత్రిగా చేయడం కోసం మన మండలంలోని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని అఖండ మెజారిటీతో గెలిపించి మోడీ కి మద్దతుగా పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త మీద ఉన్నదిని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.
తదనంతరం నూతన బూత్ అధ్యక్షులుగా:వరికుప్పల నరేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా: నారకట్ల వెంకటేష్ యాదవ్ , సోషల్ మీడియా కన్వీనర్ గా:జక్కలి ఈశ్వర్ యాదవ్, ను నియమించడం జరిగింది.
తదనంతరం నూతన బూత్ అధ్యక్షులుగా నియమితులైన నూతన కార్యవర్గానికి మండల శాఖ తరపున సన్మానించడం జరిగింది.

## చేవెళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని కలసిన నియోజకవర్గం నాయకులు ఏకాంత్ గౌడ్, విద్యకల్పన

శేర్లింగంపల్లి, వెలుతురు:
శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ నివాసంలో ఆదివారం నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని నియోజకవర్గం నాయకులు ఏకాంత్ గౌడ్, విద్యా కల్పన ఏకాంత్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ భాస్కర్, పల్నాటి అశోక్, వినోద్, సంధ్య, షాలిని, నాగమణి, లక్ష్మమ్మ, కళ్యాణి తదితరులు రంజిత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.





## కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం..

కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్..

కూకట్‌పల్లి వెలుతురు:
కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు నాయకుడికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ అన్నారు. ఆదివారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కెపిహెచ్బి కాలనీ డివిజన్ కు చెందిన మహిళా నాయకురాలు నాగమణి ఆధ్వర్యంలో బీజేపీ, బీఆర్ఎస్ కు చెందిన గంగా శివకుమారి ప్రధాన కార్యదర్శి, పుష్పారాణి, సంధ్య మరియు వారి అనుచరులు 30 మంది మహిళలు, సుమారు వందమంది కార్యకర్తలు బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకుని ఇతర పార్టీల నుండి వచ్చిన కార్యకర్తలను సైతం కలుపుకుని పార్టీ బలోపేతనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో ఏ పార్టీకి లేని విధంగా 136 సంవత్సరాల ఘనచరిత్ర ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీలో పని చేయడం ప్రతి కార్యకర్త అదృష్టంగా భావించాలన్నారు. కాంగ్రెస్ అంటేనే కార్యకర్తల కలయిక అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కేసులతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా మొక్కవోని దీక్షతో పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు అభినం దనీయం అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో కార్యకర్తలకు పెద్దపీట వేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం సమర్ధ వంతంగా అమలు చేస్తుందన్నారు. ఈ ఆరు గ్యారెంటీల్లోనూ మహిళలకు పెద్దపీట వేసేలా పథకాల రూపకల్పన జరిగిం దన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వాటి ప్రయోజ నాలను ప్రతి ఇంటికి చేరవేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు సీటును మొదటిసారిగా ఓ మహిళకు కేటాయించడం అభినందనీయమని అని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు, ప్రతాప్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, పుష్పారెడ్డి, కర్క పెంటయ్య, రాజేందర్, శివచౌదరి, అరుణ్, మధురి రాము తదితరులు పాల్గొన్నారు.



## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

మేడిపల్లి వెలుతురు:
ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా నెల రోజులపాటు నిర్వహించే ఉపవాసాల్లో ఇఫ్తార్ విందులో మతసామరస్యానికి ప్రతీక అని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట కూర వజ్రెష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ మెంబెర్ ముజీబుద్దీన్, జవహర్ నగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షురాలు అనంతలక్ష్మి, సీనియర్ నాయకులు సదానంద్, కైత రాజు యాదవ్, కిరణ్, శ్రవణ్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## బోర్ పైపులు, మోటర్ మంజూరు చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

వెలుతురు న్యూస్ నారాయణపూర్:
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల మహ్మ దాబాద్ గ్రామంలో మంచినీటి కోసం బోర్ పైపులు, మోటర్ ఎమ్మెల్యే



రాజగోపాల్ రెడ్డి నిధుల నుండి మంజూరు చేశారు. కాంగ్రెస్ మండల నాయకులు మునగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో బోర్ ఫిట్టింగ్ చేశారు. మహ్మదాబాద్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మహ్మదాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్, మునగాల సత్తిరెడ్డి, గుత్త రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మునగాల గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లబోతు చైతన్య యాదవ్, ముత్యాల అంజయ్య, ముత్యాల చంద్రయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన గ్రామ నాయకులు


నంగునుర్ మండలం వెలుతురు మార్చ్24:
నంగునుర్ మండలం నర్మేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కంకణాల చంద్రయ్య నిన్న మధ్యాహ్నం అకాల మరణానికి సకాలంలో స్పందించి నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు కొమ్మూరి రాజిరెడ్డి 5000/- నర్మేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతకాని కనకయ్య 2000/- సీని



యర్ నాయకులు గంధమాల యాదగిరి కట్ట శంకర్ సలారం రాజిరెడ్డి పుప్పల చిన్న రాజు కొమ్మూరి శ్రీనివాస్ రెడ్డి కొమ్మూరి వెంకటరెడ్డి కలకుంట్ల కనకయ్య మొదకాని అశోక్ దండ్ల పరుశురాములు మరియు కమిటీ సభ్యులు సహాయం చేయడం జరిగింది.

## నర్మెట్టలో మూఢనమ్మకాల అవగాహన సదస్సు

నంగునూర్ మండలం, వెలుతురు మార్చ్24:
నంగునూర్ మండల పరిధిలోని నర్మేట గ్రామ ప్రజలకు మూఢనమ్మకాలు సైబర్ క్రైం పై రాజగోపాల్పేట ఎస్సై పోలీస్ జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్కడ చూసిన ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలందరూ ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మూఢ నమ్మకాల పేరుతో గ్రామాల్లో ప్రజలు సమయాన్ని వృథా చేసుకుంటూ మోసపోతున్నారని తెలిపారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా అను




మానంగా తిరుగుతున్నా ఎలాంటి ఆపద ఉన్నా 100కి ఫోన్ చేస్తే సకా లంలో పోలీసులు వస్తారని తెలిపారు. కళాజాత బృదం నాటిక రూపంలో మూఢనమ్మకాలు ఆన్‌లైన్‌మోసాలు ఫోన్‌లో అపరిచిత వ్యక్తుల పరిచయాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు కార్యక్రమంలో రాజగోపాల్ పేట సిఐ శ్రీనివాస్ ఎస్ఐ బాస్కర్ రెడ్డి సిబ్బంది స్వామి గౌడ్ శంకర్ పోలిస్ బృందం తదితులున్నారు.






## మంత్రి వెంకట్ రెడ్డితో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు లక్ష్మన్

**నాగర్ కర్నూల్, వెలుతురు మార్చి 24, 2024:**
ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం గారి ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మేరావత్ లక్ష్మన్ నాయక్ నేడు రాష్ట్ర రోడ్డు మరియు భవనాల శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని వారి నివాసం హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. ఈ సందర్భంగా ఐఎన్టియుసిని మరింత బలోపేతం చేసి కార్మికుల సమస్య లపై వేగంగా స్పందించి పరిష్కారం చూపేందుకు మంత్రి సహకారం కావాలని కోరటం జరిగింది. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి జిల్లా వ్యాప్తంగా కమిటీలు వేసి కార్మిక శక్తిని బలోపేతం చేయాలని ఆ విధంగా చేస్తే వంద శాతం కార్మికుల సమస్య లు వేగవంతంగా పరిష్కారం అవ్వటమే కాక కాంగ్రెస్ పార్టీకి కార్మిక శక్తి తొడవుతుందని తెలిపారు. అదేవిధంగా పార్టి సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డిని, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిశారని వారు కూడ సానుకూలంగా స్పందించి కమిటీల బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ చారిటేబుల్ ట్రస్ట్ ద్వారా శాధుల్ కుటుంబానికి 50 వేల ఆర్థిక సహాయం

**వెలుతురు, తూప్రాన్, మార్చి 24:** తూప్రాన్ చిల్డ్రన్స్ హైస్కూల్ లో 1994-95 విద్యా సంవత్సరం బ్యాచ్ కు చెందిన షాదుల్ అనారోగ్యం కారణంగా మంచం కే పరిమితమై కుటుంబ పోషణ భారం అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న చిల్డ్రన్స్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రవికుమార్, సత్యనారాయణ, నరహరిచారి, అశోక్, అంజధ్ లు కలిసి



షాదుల్ కుటుంబ సభ్యులకు 50వేల నగదు రూపంలో ఆర్థిక సహాయం అందించి మానవీయత చాటారు. ఈ సహాయంతో వారి కుటుంబానికి అండగా నిలిచారు. షాదుల్ కుటుంబ సభ్యులు చిల్డ్రన్స్ చారిటేబుల్ ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల చికిత్స పొందుతున్న గౌతమ్ గౌడ్ కూతురు సాహిత్యను పరామర్శించిన తూముకుంట నర్సారెడ్డి

**వెలుతురు తూప్రాన్, మార్చి, 24:**
తూప్రాన్ మున్సిపల్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వర్గంటి గౌతమ్ గౌడ్ కూతురు చిన్నారి సాహిత్య గత రెండు రోజులుగా వైరల్ ఇన్ఫెక్షన్ ఫీవర్ తో తూప్రాన్ లోని అక్షయ సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెల్సుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా డి.సి.సి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఆదివారం ఉదయం ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచిం



చారు. చిన్నారి సాహిత్య తొందరగా కోలుకోని ఆరోగ్యంగా డిశ్చార్జి కావాలని ఆకాంక్షిం చారు. నర్సారెడ్డి వెంట గౌతమ్ గౌడ్ ,తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, ఫ్యాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, కౌన్సిలర్ లు పల్లెర్ల రవీందర్ గుప్త, జిన్నా భగవాన్ రెడ్డి, కోడిప్యాక నారాయణ గుప్త, రామునిగారి శ్రీశైలం గౌడ్, చింతల రవీందర్ రెడ్డి, భాణాపురం రాజు, కుమ్మరి రఘుపతి, కాంగ్రెస్ నాయకులు రామునిగారి నాగరాజు గౌడ్, ఎం.డి ఉమర్, చిట్టిమిల్ల అనిల్ కుమార్, అభోతుపల్లి రాము, వర్గంటి గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బీజేవైమ్ అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పాటిల్

**జహీరాబాద్, 24 మార్చి వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలకు బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పాటిల్ హెూలీ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. వసంతానికి వచ్చిన ఈ హెూలీ మీ జీవితంలో మరిన్ని రంగులు అద్దాలని ప్రతి ఒక్కరు అనందోత్సహాల మధ్య రంగుల పండగ సంబురాలను జరుపుకోవాలని కోరుకుంటూ, ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షిచారు.



# బహుజన నాయకులారా మేల్కోండి!

### అన్ని పార్టీలు బహుజనులకు సీట్లు కేటాయించాలి

### అగ్రకుల అహంకారాన్ని గద్దె దించాలి

### అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



**బోడుప్పల్, వెలుతురు:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం ప్రతి ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారంతో జ్ఞానమాల కార్యక్రమం 266 ఆదివారాలు విజయవంతంగా పూర్తి చేసుకుంది.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగానే ఎస్సీ,ఎస్టి ,బీసీ,మైనార్టీలు రిజర్వేషన్లు కల్పించబడ్డాయని,అధికార పార్టీలు కుల ప్రాతిపదికన ఎన్నికలలో టిక్కెట్లు ఇవ్వకుండా అగ్రవర్ణాల వారికి వ్యాపారస్తులకు మాత్రమే టికెట్లు ఇస్తు పార్టీ కోసం పనిచేసిన నాయకులను,కార్యకర్తలను విస్మరిస్తున్నారని గతంలో కేసీఆర్ చేసిన తప్పిదాల వల్ల నేడు బిఆర్ఎస్ కనుమరుగైందని,బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పని చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు,నేడు ఇతర పార్టీలకు వలస పోతున్నారని,అది గమనించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంట్ ఎన్నికలలో బహుజనులకు పెద్దపీట వేయాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు.అదేవిధంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా రాజ్యాంగ సంస్కరణలను చేస్తూ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేస్తున్నారని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ,రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్లను పాపాలనే కుటుంబ ప్రయత్నం చేస్తున్న మోడీ ప్రభుత్వానికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని నత్తి మైసయ్య అన్నారు. దేశ జనాభాలో అత్యధికంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీలు,రోజురోజుకు రాజకీయంగా వెనుకబడుతున్నారని, ఆయా పార్టీలలో ఉన్న బహుజన నాయకులు కళ్ళు తెరిచి బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని, తమ తమ పార్టీలలో కుల ప్రాతిపదికన,జనాభా ప్రాతిపదికన బహుజనులకు పార్లమెంట్ ఎన్నికలలో సీట్లు కేటాయించే విధంగా కృషి చేయాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు,గరుగుల యాకయ్య, అంజయ్య,ఈతకోట గోపాలకృష్ణ,యేసు రాజు బండారి సాయి,బెక్కం జై భీమ్ అజయ్,సవరపు బయన్న.తదితరులు పాల్గొన్నారు.

### చందాయిపేటలో ఏప్రిల్ 1న

## పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం

**తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజుకు ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ**

**వెలుతురు చందాయిపేట, చేగుంట, మార్చి, 24:**
మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపెటలో నిర్మించిన శ్రీశ్రీశ్రీ పోచమ్మతల్లి దేవాలయంలో ఏప్రిల్ ఒకటవ తేదీ సోమవారం ఉదయం 10-15 గంటలకు విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు ను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్యారం కిష్టయ్య, పోతరాజు సిద్దిరాములు, ఏళ్ళమేశ్వర్, బైండ్ల బాల్ రాజు, తాల్క శేఖర్, గడ్డం ప్రశాంత్ కుమార్, ఆకుల కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.






చందాయిపేట లో ఏప్రిల్ 1వ తేదీన శ్రీ పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కు సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజు ఆహ్వాన పత్రిక అంద జేసిన ఆలయ కమిటీ





తుళ్ళ వసంత నర్సింహా గౌడ్ - తుర్కయంజాల్ మున్సిపాలిటి, బిజెపి అధ్యక్షులు
రంగారెడ్డి జిల్లా బిజెపి మహిళ మోర్చ ఉప అధ్యక్షురాలు



# భూటాన్‌తో విడదీయరాని బంధం

ఒక భారతీయ ప్రధాన మంత్రి కి విదేశీ అత్యున్నత బిరుదు రావడం చరిత్రలోనే అపూర్వం. భారత్ లో భారత రత్న అంటే ఎంత క్రెజొ ' ఆర్డర్ ఆఫ్ ది డ్రుక్ గ్యా గ్యాల్పో ' అంత క్రెజ్ ఉంది. దక్షిణ ఆసియాలో భూటన్ కు పెద్ద దిక్కు భారత్. ఎన్నో సహాయ సహకారాలు అందిస్తూవుంది. ఈ ప్రక్రియ ఆగదు. కోవిడ్ సమయంలో

తీవ్రంగా నష్టపోయిన దేశాలలో భూటాన్ ఒకటి. అటువంటి విపత్కర సమయంలో భారత్ నే ఉన్నానంటూ చేయూత అందించింది. దాదాపు ఐదు లక్షల కోవిడ్ వ్యాక్సిన్ లు అందించి పెద్ద మనసు చాటుకుంది. ఒక విదేశీ దేశానికి చేసిన ఈ సహాయం విశ్వం లో మరే దేశం చేయలేనిది. అందుకు గాను భూటన్ లోనే ప్రతిష్టాత్మమైన పురస్కారం భూటాన్ రాజు జిగ్మె ఖేసర్ నా0గ్వేల్ వాంగ్ చుక్ అందించారు. ఈ సందర్బంగా భూటాన్ రాజు మాట్లాడుతూ 'రెండు దేశాలు బేషాజాలు లేకుండా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. జరిగిన ఒప్పందాలలో వ్యవసాయం, పర్యావరణం, పర్యాటక రంగాలు లో గణనీయమైన అభివృద్ధి సాధించాలి. భారత్ సహకారం వున్నంత వరకు భూటాన్ కు వచ్చిన ముప్పేమి లేదు. భూటాన్ లో భారత్ నిధులతో ఓ ఆసుపత్రి నిర్మించడం అపూర్వం. అక్కడి ప్రజలకు భారత్ అంటే ఎంతో అభిమానం. భారత్ ను వారు అక్కున చేర్చుకుంటారు

మోదీ విమానం దిగగానే అక్కడ గార్భ నృత్యం తో స్వాగతం పలికారు. అక్కడి ప్రధాని తెర్సింగ్ టో బే గే మోదీని ఆలింగనం చేసుకుని అభినందించటం, కరచా లనం చేయటం అబ్బురం. మోడీకి ఇచ్చిన పురస్కారం

చూసి మోదీ పలికిన మాటలు ఇది భారతీయులకు అంకితం అని చెప్పటం దేశ ప్రతిష్టను పెంచింది. ఈ అవార్డు ఇప్పుడు ప్రతి భారతీయునిది. మోదీ, భూటాన్ పర్యటనకు రావడం మూడవసారి. భూటాన్ లో శక్తివంతమైన బౌద్ధ మరం సందర్శన కొత్త అనుభూతిని ఇచ్చింది అని ప్రశంసించటం గమనార్హం. భారత్ లో పుట్టిన మతం భూటాన్ లో ఆదరించటం, చాలా మంది బౌద్ధం స్వీకరించడం తెలిసిందే. మోదీ భూటాన్ లో వున్నంత సేపు అక్కడి రాజు, ప్రధాని వారి బృందం, దేశ ప్రజలు మాకు భారత ప్రధాని మోదీ ఓ ఆత్మీయుడు అని కొనియాడటం గొప్ప విషయం. ప్రపంచంలో ఏ దేశ ప్రధానికి ఇటువంటి ఆధారన, అభిమానం ఉండదు. అందుకే భూటాన్ రాజు మోదీ, భారత్ మాకు పెద్దన్న

అని కొనియాడాడు. భారత్ లో ప్రభుత్వాలు మారినా

భారత్ మాకు ఎప్పుడు అండగానే ఉంటుంది. భారత్ ను మేము ప్రేమిస్తాం అని భూటాన్ పేర్కొనడం ఇరు దేశాల మధ్య ఎటువంటి దౌత్య బంధం ఉందొ అర్ధం చేసుకోవచ్చు. థింపు, న్యూ ఢిల్లీ మధ్య సంబంధాలు ఎన్నటికీ తెగిపోవు, అది పటిష్టం అని రెండు దేశాలకు తెలుసు. అటువంటి బలమైన బంధం ఎప్పటికి సమసి పోకుండా ఉండాలని, ఒకరికొకరు సహాయ, సహకారాలు అందించుకోవాలని కోరుకుందాం.



- కనుమ ఎల్లారెడ్డి,
ఆస్టిన్, టెక్సస్ స్టేట్,
అమెరికా,93915 23027.












Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com